


"నిన్ను నువ్వు బలహీనుడిగా భావించడం గొప్ప పాపం."


RNI NO: APTEL/25/A4894

# ఉషశ్రీ

USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక



సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిష్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377



సంపుటి : 01 | సంచిక : 77 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | గురువారం 28 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor


# అది రిపీట్ అవ్వాలి

## వచ్చే ఎన్నికల్లోనూ అది రిపీట్ అవ్వాలి: మహానాడులో చంద్రబాబు

స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

మహిళా సాధికారతకు టీడీపీ కట్టుబడి ఉందని స్పష్టం

పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడి

జెన్ జెడ్ యువతకు అవకాశాలే లక్ష్యమని వ్యాఖ్య

ఏపీని టెక్నాలజీ, పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దుతాం

రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటన

ఫైటర్ జెట్ ప్రాజెక్టుకు వేగంగా అనుమతుల మంజూరు



**ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ**

2024 సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన అద్భుత విజయాన్ని రాబోయే ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలని, ఇందుకోసం మిత్రపక్షాలతో కలిసికట్టుగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రారంభమైన టీడీపీ వార్షిక మహానాడులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. అహం వీడి జనసేన, బీజేపీ నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ఏదైనా పార్టీకి గెలుపే ముఖ్యమని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల కోసం పనిచేస్తూ, గెలుపే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు తమ కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు సామాజిక భద్రతా పింఛన్ల కింద రూ. 63,000 కోట్లు పంపిణీ చేశామని, సంక్షేమ రంగంలో ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ గౌరవాన్ని నిలబెట్టేందుకు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు అన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం నుంచి 'తల్లికి వందనం' పథకం వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో పాటు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు టీడీపీ వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.





# రాజకీయ గుర్తింపు ఎక్కడుంది?

టీడీపీ వల్లే ముస్లింలకు రాజకీయ గుర్తింపు లభించిందన్న నజీర్ అహ్మద్

మైనార్టీ సంక్షేమ బడ్జెట్‌ను రూ. 6,090 కోట్లకు పెంచిన కూటమి ప్రభుత్వం

వక్ఫ్ బోర్డు ఆస్తులను పకడ్బందీగా కాపాడుతున్నామని వెల్లడి

నెల్లూరు రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించాం

హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికీ రూ. లక్ష ఆర్థిక సహాయం

టీడీపీ మహానాడులో నజీర్ అహ్మద్ ప్రసంగం

**ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించక ముందు రాష్ట్రంలో ముస్లింలకు రాజకీయ గుర్తింపు ఎక్కడ ఉందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు కులమతాలకు అతీతంగా ా



# టీడీపీకి రూ.5 కోట్ల విరాళం

- టీడీపీ మహానాడుకు తొలిరోజే రూ.12 కోట్ల విరాళాలు
- రూ. 5 కోట్లు ప్రకటించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు
- వివిధ తీర్మానాలపై 48 మంది నేతల ప్రసంగాలు
- మహానాడులో ప్రసంగించిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- సూపర్ సిక్స్ పథకాలను చూసి గొడ్డలి పార్టీ ా దుష్ప్రచారం చేస్తోందని విమర్శ



**ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ**


అమరావతిలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు తొలిరోజే విరాళాల వెల్లువ కురిసింది. పార్టీకి ఆర్థికంగా అండగా నిలుస్తూ పలువురు నేతలు భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు. ముఖ్యంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రూ. 5 కోట్ల భారీ

# 'మహానాడు'లో బుచ్చి రాంప్రసాద్

- టీడీపీ మహానాడులో బుచ్చి రాంప్రసాద్ ప్రసంగం
- గత వైసీపీ పాలనలో బ్రాహ్మణులు, పూజారులపై దాడులు పెరిగాయని ఆరోపణ
- చంద్రబాబు పాలనలోనే బ్రాహ్మణ కార్పొరేషన్, సంక్షేమ పథకాలు అమలయ్యాయి
- పూజారుల జీతాలు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వం
- దేవాలయ ట్రస్ట్ బోర్డులలో బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చామని వెల్లడి

**ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ**

రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎన్నిసార్లు జరిగినా బ్రాహ్మణ సమాజం అంతా తెలుగుదేశం పార్టీకే అండగా నిలవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను వివరిస్తూ, చంద్రబాబు




# జగన్ బీసీల ఊచకోత

మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర కీలక ప్రసంగం

జగన్ పాలనలో బీసీల ఊచకోత జరిగిందని తీవ్ర ఆరోపణ

గత ఐదేళ్లలో ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు పెట్టారని విమర్శ

టీడీపీ అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టం తెచ్చామని వెల్లడి

యువగళం హామీని లోకేష్ నిలబెట్టుకున్నారని కొనియాడిన మంత్రి



**ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ**

టీడీపీ మహానాడు వేదికగా మంత్రి కొల్లు రవీంద్ర గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రంలో బీసీల ఊచకోత జరిగిందని ఆరోపణలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో ప్రశ్నించిన వారిపై కేసులు, నిలదీసిన వారిపై దాడులతో కుట్రపూరిత రాజకీయాలు చేశారని ధ్వజమెత్తారు. తోట చంద్రయ్య అనే టీడీపీ కార్యకర్తను నడిరోడ్డుపై కిరాతకంగా హత్య చేశారని, అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి నిప్పంటించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని రవీంద్ర స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన తర్వాతే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. బడుగు వర్గాల కోసం 90 శాతం సబ్సిడీతో 'ఆదరణ' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందించామని తెలిపారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, టీడీపీ అధికారంలోకి రాగానే నారా లోకేష్ బీసీలకు రక్షణ చట్టం తీసుకొచ్చి మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. మహానాడు కేవలం రాజకీయ వేదిక కాదని, తెలుగు జాతి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే ప్రణాళిక అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## రాజకీయ గుర్తింపు ఎక్కడుంది?




అందరినీ సమానంగా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆయన అన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడు--2026 కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎంతో మంది మైనార్టీ సోదరులను చేరదీసి, వారికి రాజకీయ జీవితాన్ని, ఉన్నత పదవులను కల్పించిన ఘనత టీడీపీదేనని స్పష్టం చేశారు. మైనార్టీల సంక్షేమం విషయంలో తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నజీర్ అహ్మద్ వివరించారు. 2025-26 బడ్జెట్‌లో మైనార్టీల కోసం రూ. 5,334 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది (2026-27) బడ్జెట్‌లో ఆ కేటాయింపులను ఏకంగా రూ. 6,090 కోట్లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని కొనియాడారు.



గత వైసీపీ ప్రభుత్వం జీవో 47 అడ్డుపెట్టుకుని వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేయాలని చూస్తే, తమ ప్రభుత్వం ఆ ఆస్తులను పకడ్బందీగా కాపాడుతోందని తెలిపారు. వైసీపీ హయాంలో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన కడప హౌస్ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించి, నేడు సర్వాంగ సుందరంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు. విద్య, సాంస్కృతిక రంగాల్లోనూ మైనార్టీలకు అండగా నిలుస్తున్నామని నజీర్ అహ్మద్ అన్నారు. గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ. 2.5 కోట్లు విదిలిస్తే, తమ కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 10 కోట్లు మంజూరు చేసి ఉర్దూ భాషను గౌరవించిందన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా గత ప్రభుత్వంలా కాకుండా, ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. దాదాపు 4.5 లక్షల మంది మైనార్టీ విద్యార్థుల తల్లులకు ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 3,511 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంస్కృతిని గౌరవించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని నజీర్ అహ్మద్ అన్నారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగకు రూ. 10 కోట్లు విడుదల చేయడమే కాకుండా, దాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. తెలుగుదేశం హయాంలో 342 షాదీ ఖానాలు నిర్మిస్తే, వైసీపీ ఐదేళ్లలో కేవలం రెండు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. వెనుకబడిన నూర్ బాషా/దూదేకుల కులస్థుల కోసం రూ. 100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది 2,001 మంది యాత్రికులను ప్రభుత్వ ఖర్చులతో పవిత్ర హజ్ యాత్రకు పంపించామని, యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికీ రూ. లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మైనార్టీల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు తోడ్పడేది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు.

## 'మహానాడు'లో బుచ్చి రాంప్రసాద్




నాయకత్వంలోనే బ్రాహ్మణులకు గౌరవం, సంక్షేమం అందుతున్నాయని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులపై, హిందూ దేవాలయాలపై మునుపెన్నడూ లేనంతగా దాడులు జరిగాయని బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తే, జగన్మోహన్ రెడ్డి అరాచక వికేంద్రీకరణ చేశారని విమర్శించారు. కాకినాడలో పూజారిపై వైసీపీ కార్పొరేటర్ దాడి, భీమవరంలో పూజారి జంధ్యాన్ని లాగి కొట్టడం, బిట్రగుంటలో పూజారిని చావబాదడం వంటి ఘటనలను ఆయన గుర్తుచేశారు. రామతీర్థం, అంతర్వేది ఘటనల సమయంలో నాటి ప్రభుత్వం వ్యవహరించిన తీరును, తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం, తలనీలాల స్మగ్లింగ్ వంటి అపచారాలను ఆయన ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో బ్రాహ్మణులు సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబు 2014-19 మధ్య కాలంలోనే 'బ్రాహ్మణ కార్పొరేషన్', 'కోపరేటివ్ సొసైటీ'లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. బ్రాహ్మణుల సమస్యలను తెలుసుకుని, వాటిని లోకేష్ తన మేనిఫెస్టోలో చేర్చి ఇప్పుడు అమలు చేస్తున్నారని వివరించారు. బ్రాహ్మణ కోపరేటివ్ సొసైటీకి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని, ఆయన చొరవతో సొసైటీ డిపాజిట్లు రెండేళ్లలో రూ. 32 కోట్ల నుంచి రూ. 64 కోట్లకు పెరిగాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. వేదం చదివే విద్యార్థులకు 'యువగళం' కింద నెలకు రూ. 3,000 స్టైఫండ్ ఇస్తున్నామని, ఆలయాల్లో ఆగమశాస్త్రం ప్రకారం పూజలు జరిగేలా జీవో తెచ్చామని అన్నారు. తిరుపతితో సహా అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. రూ. 50 వేల లోపు ఆదాయం ఉన్న చిన్న దేవాలయాల్లో పూజారుల వేతనాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని, ధూపదీప నైవేద్యాల ఖర్చును రూ. 15 వేలకు పెంచామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 70 చోట్ల అపర కర్మల నిర్వహణకు వసతులు నిర్మించామని, ఎండోమెంట్ పరిధిలోని పూజారులకు ఒకటో తేదీనే జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని బుచ్చి రాంప్రసాద్ పేర్కొన్నారు.

## మమతా, స్టాలిన్ ఓటమికి కారణం అదే!

**ఆంధ్రప్రదేశ్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో భారీ ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే మమతా బెనర్జీ, ఎంకే స్టాలిన్ వంటి కీలక నేతలు సైతం తమ నియోజకవర్గాల్లో ఓటమి పాలయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. ఇదే తరహా ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపుపై అనేక రాజకీయ పార్టీలు అనుమానాలు వ్యక్తం చేశాయని జగన్ గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లో 91 లక్షల ఓట్లు, తమిళనాడులో 94 లక్షల ఓట్లు తొలగించారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పశ్చిమ బెంగాల్‌లోని భబానీపూర్ నియోజకవర్గంలో 45,982 ఓట్లను తొలగించారని, అక్కడ మమతా బెనర్జీ 15,000 ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. అదేవిధంగా, తమిళనాడులోని కొళత్తూరు నియోజకవర్గంలో 71,000 ఓట్లను తొలగించగా, స్టాలిన్ 8,000 ఓట్లతో ఓటమి చవిచూశారని జగన్ విశ్లేషించారు. ప్రతి గ్రామంలో కొద్ది సంఖ్యలో నిజమైన ఓట్లను తొలగించినా, అది నియోజకవర్గ స్థాయి ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్లపై నిశితంగా దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపుతూ, అక్కడ ఓటర్ల జాబితాలో ఒకే పేరు, ఒకే కుటుంబ వివరాలతో వేలాది అనుమానాస్పద ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు.

# జగన్ బీసీల ఊచకోత



**టీడీపీకి, పేదలకు ఉన్నది పేగుబంధం:** మహానాడులో కాలవ శ్రీనివాసులు: తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ అని, తల్లికి, బిడ్డకు ఉండే పేగుబంధం కంటే పేదలకు, టీడీపీకి మధ్య ఉన్న బంధం బలమైనదని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. మహానాడు-2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన ప్రసంగించారు. టీడీపీ ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అని, 'పేదల సేవలో' కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. పింఛన్ల పెంపుపై మాట్లాడుతూ, రూ.4 వేలుగా ఉన్న పింఛన్‌ను ఏకంగా రూ.15 వేలకు పెంచి, ఒకప్పుడు కుటుంబానికి భారంగా భావించిన వారిని నేడు అదే కుటుంబానికి భరోసాగా మార్చామని చెప్పారు. పింఛన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కేవలం పింఛన్లే కాకుండా, గృహ నిర్మాణంలో కూడా రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 13 డీఎస్సీల ద్వారా 1.90 లక్షల ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. పేదలకు విద్యను దూరం చేసిన దుర్మార్గులకు ఇప్పుడు విద్య గురించి మాట్లాడే అర్హతే లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వం మరో 15 సంవత్సరాలు అవసరమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీడీపీకి రూ.5 కోట్ల విరాళం

విరాళం ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించారు. వీరి ప్రకటన మహానాడులో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ క్లస్టర్ నెం.3 మహానాడులో పాల్గొనగా, ప్రశాంతి రెడ్డి మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మహానాడులో పాల్గొన్నారు. తొలిరోజు మహానాడు ముగిసేసరికి పార్టీకి సుమారు రూ. 12 కోట్ల విరాళాలు అందాయి. వేమిరెడ్డి దంపతుల తర్వాత ఎంపీ సానా సతీష్ రూ. 1.5 కోట్లు ప్రకటించారు. అలాగే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, భాష్యం రామకృష్ణ తలో కోటి రూపాయల చొప్పున విరాళం అందించారు. మరోవైపు, మహానాడులో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

**సూపర్ సిక్స్‌ను చూసి ఓర్వలేకపోతున్నారు:** ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి: తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ పవర్‌లా పనిచేస్తున్నాయని, దీనిని చూసి గొడ్డలి పార్టీ (వైసీపీ) ఓర్వలేక దుష్ప్రచారం చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. మహానాడు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఏ పేదవాడి ఇంటికి వెళ్లి చూసినా సూపర్ సిక్స్ పవర్ తెలుస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ, "తల్లికి వందనం" కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికే ఈ పథకాన్ని పరిమితం చేసిందని తెలిపారు.



"అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. "స్త్రీశక్తి" పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 63 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. "దీపం-2" ద్వారా 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తుంటే లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. "యువగళం" ద్వారా రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. డీఎస్సీ నియామకాలు, పరిశ్రమల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలతో యువతకు భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# వచ్చే ఎన్నికల్లోనూ అది రిపీట్ అవ్వాలి



విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహిస్తున్నప్పటికీ, స్ఫూర్తి, సిద్ధాంతాలు మాత్రం మారలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తిండి, గూడు, భద్రత అనే ప్రాథమిక అవసరాలను అందించే సంక్షేమ సూత్రాలపైనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. 'విజన్ పాలిటిక్స్'ను ప్రవేశపెట్టింది టీడీపీయేనని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల పునరుజ్జీవనానికి ప్రతీక అని ఆయన అన్నారు. "దేశ గౌరవానికి జాతీయ జెండా ఎలాగో, తెలుగు ప్రజల గౌరవానికి, ఆత్మగౌరవానికి పసుపు జెండా ప్రతీక వంటిది" అని ఆయన ఉద్ఘాటించారు. గత 45 ఏళ్లుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం టీడీపీ నిరంతరం పోరాడుతోందని, దాడులు, హింస, హత్యారాజకీయాలు, తప్పుడు కేసులు ఎదురైనా ప్రజల పక్షాన తమ పోరాటం ఆగలేదని అన్నారు. టీడీపీ కేవలం తక్షణ ఎన్నికల రాజకీయాల కోసం కాకుండా, తరతరాల మార్పు కోసం పనిచేసే ఒక రాజకీయ ఉద్యమం అని చంద్రబాబు అభివర్ణించారు. "మేము వచ్చే ఎన్నికల కోసం కాదు, వచ్చే తరం కోసం పనిచేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా జెన్ జెడ్, జెన్ ఆల్ఫా, యువతరం ఆకాంక్షల చుట్టూ రాష్ట్ర ప్రభుత్వ దీర్ఘకాలిక దార్శనికత రూపుదిద్దుకుంటోందని సంకేతమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలకు గమ్యస్థానంగా మారుస్తామని చంద్రబాబు ప్రకటించారు. యువతను వ్యవస్థాపకత, ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తామన్నారు. "ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త", స్టార్టప్‌ల ప్రోత్సాహం, మెగా డీఎస్సీ, ఉద్యోగ కల్పన లక్ష్యాలు వంటివి యువతకు అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన ప్రణాళికలో భాగమని వివరించారు. కేవలం 23 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా రూ. 11.27 లక్షల కోట్ల విలువైన 282 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రేర్ ఎర్త్ మినరల్ ప్రాజెక్టులతో పాటు ఐదో తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి వస్తోందని తెలిపారు. "ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేశాం. తిరుపతికి రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్‌సైకిల్ తయారీ ప్రాజెక్టు రావడానికి మా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే కారణం" అని చంద్రబాబు వివరించారు.





## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి



**భీమవరం: (ఉషశ్రీ)మే 27:** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎం లంకలో చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. స్వామి వివేకానంద మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే మత్స్యకారులకు అవసరమైన బోట్లు, వలలను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా అర్హత కలిగిన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి జాబితా సిద్ధం చేయాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. అలాగే, గ్రామంలోని కొంతమంది లబ్ధిదారులకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, ఇంకా అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి కూడా సోలార్ రూఫ్‌టాప్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పీఎం లంక జెడ్పీ హైస్కూల్‌కు డయాస్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో రెండు రోడ్ల నిర్మాణం, అంగన్వాడి సెంటర్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సమర్పిస్తే మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డిపిఓ వై.దోసిరెడ్డి, మత్స్యశాఖ ఏడీ ఎల్.ఎల్.ఎన్.రాజు, విద్యుత్ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

## ఆకివీడులో మినీ మహానాడులో పాల్గొన్న కనుమూరి భరత్



**ఆకివీడు:(ఉషశ్రీ) మే 27:** ఆకివీడులో బుధవారం మహానాడు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమందరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 20 వార్డులకు సంబంధించి మహానాడు ఏర్పాటు చేశారు. బిగ్ స్క్రీన్ ల ద్వారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని కార్యకర్తలు అభిమానులు వీక్షించారు. సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యకర్తల ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కనుమూరి రఘురామరాజు కుమారుడు భరత్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.సీనియర్ టిడిపి నాయకులు మోటుపల్లి ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షుడు గంధం ఉమా, ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, పెద్దింట్లమ్మ దేవస్థానం చైర్మన్ గొంట్ల గణపతి, కౌన్సిలర్లు కిమిడి అరుణకుమారి, బొల్లా వీర శ్వేత

## కందుకూరి ఆశయ సాధనకు పునరంకితం అవుదాం : ఐద్వా

### వీరేశలింగం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**విజయవాడ, (ఉషశ్రీ )మే 27:** మహిళలపై అణిచివేతను అరికట్టి, వారికి విద్యా స్వేచ్ఛ కల్పించాలని కందుకూరి వీరేశలింగం పంతులు కలగన్న ఆశయాలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకాలేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ పేర్కొంది. మహనీయ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం వర్ధంతి సందర్భంగా బుధవారం ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా అఖిల భారత మాజీ నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ, మహిళలను అణగదొక్కే మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, వితంతువులపై అమానుష ఆచారాలు తీవ్రంగా ఉన్న కాలంలో వాటిని ధైర్యంగా ఎదుర్కొని మహిళా విముక్తి కోసం పోరాడిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం అని కొనియాడారు. మహిళలపై నేటికీ వివిధ రూపాల్లో శీల పరీక్షలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరి, వితంతు మహిళలపై సామాజిక వివక్ష ఇంకా కొనసాగుతోందన్నారు. మగవారు పలుమార్లు వివాహాలు చేసుకున్నా తప్పుపట్టని సమాజం, మహిళల పునర్వివాహం విషయంలో మాత్రం వెనుకంజ వేస్తోందని పేర్కొన్నారు. వీరేశలింగం ఎంతో దూరదృష్టితో వితంతు వివాహాలను ప్రోత్సహించారని గుర్తుచేశారు. 1874లో 'వివేకవర్ధిని' పత్రికను స్థాపించి మహిళా స్వేచ్ఛ, మూఢనమ్మకాల నిర్మూలనపై చైతన్య రచనలు చేశారని తెలిపారు. మహిళా సమానత్వం, విద్య, స్వేచ్ఛ కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడమే నిజమైన నివాళి అని అన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వి.సావిత్రి మాట్లాడుతూ, దేశంలో మహిళల హక్కులు, స్వేచ్ఛపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో కందుకూరి ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మహిళలను పిల్లలు కనే యంత్రాలుగా మాత్రమే చూసే పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ, మత ఛాందస భావజాలాన్ని ఎదుర్కొనే పోరాటంలో ఐద్వా కందుకూరి స్ఫూర్తితో ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షురాలు కే.శ్రీదేవి మాట్లాడుతూ, లింగ సమానత్వం కోసం కందుకూరి చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా విముక్తి, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు టి.శ్రీదేవి, జి.క్రాంతి, పార్వతి, సామ్రాజ్యం, పద్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు సందర్భంగా తాడిశెట్టి తనయుల సేవా కార్యక్రమాలు



**గుంటూరు, (ఉషశ్రీ )మే 27:** మహానాడు సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ తనయులు తాడిశెట్టి ఉత్తేజ్, తాడిశెట్టి ఉల్లాస్ బుధవారం గుంటూరు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద పేదలకు అన్నదానం నిర్వహించి ఆహారం పంపిణీ చేశారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాడిశెట్టి ఉత్తేజ్, తాడిశెట్టి ఉల్లాస్ మాట్లాడుతూ, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా పర్వదినం మహానాడని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుస్థిర మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నంరాజు సాయిరాం, సంబరాసు వాసు, వెచ్చా కృష్ణమూర్తి, పోతురాజు, వెంకట్, స్టేషన్ బాబు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరం ఇనాం గ్రామంలో 39 మంది రైతులకు 83.64 ఎకరాల ఇనాం భూములపై రైతువారి పట్టాల పంపిణీ





- రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ...
- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**పెంటపాడు:( ఉషశ్రీ) మే 27:** ఉమామహేశ్వరం (ఇనాం గ్రామం)లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ అర్హులైన రైతులకు రైతువారి పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని 39 మంది రైతులకు మొత్తం 83.64 ఎకరాల ఇనాం భూములకు సంబంధించిన రైతువారి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు భూ హక్కులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పరిశీలన అనంతరం ఎంపిక చేసి పట్టాలు జారీ చేశామని పేర్కొన్నారు. త్వరలోనే రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆన్‌లైన్ నమోదు పూర్తైన వెంటనే అడంగల్ రికార్డుల్లో భూ యజమానుల పేర్లు నమోదవుతాయని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకూ తప్పులులేని పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇనాం భూముల సమస్య పరిష్కారంలో గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది అందించిన సహకారానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భూములకు సంబంధించిన సందేహాలు ఉంటే సంబంధిత మండల తహసీల్దార్‌ను సంప్రదించాలని రైతులకు సూచించారు. తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా 39 మంది రైతులకు రైతువారి పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ పట్టాల ద్వారా రైతులకు భూములపై పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, తద్వారా బ్యాంకు రుణాలు, పంట పెట్టుబడి సాయం, ఇతర ప్రభుత్వ పథకాలు సులభంగా పొందగలరని తెలిపారు. అదేవిధంగా ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1.96 లక్షలు అందజేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని వికలాంగులకు పింఛన్లు నిరంతరంగా అందేలా దాతల సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఇన్‌చార్జి ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ సునీల్ కుమార్ చేతుల మీదుగా రైతులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గ్రామంలోని చిన్నారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోలాటం ఆడి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల తహసీల్దార్ సునీల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, వీఆర్వోలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ :చదలవాడ నాగరాణి





**భీమవరం: ( ఉషశ్రీ) మే 27:** భీమవరం పట్టణంలోని ఎడ్వర్డ్ ట్యాంక్ పరిధిలో ఉన్న స్వర్ణ వార్డు కార్యాలయం నెంబర్-22ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో (బి.ఎల్.ఓలు) సమావేశమై ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల మ్యాపింగ్ శాతం తక్కువగా ఉండటంపై ఆరా తీసిన కలెక్టర్, కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా, విదేశాలలో నివసిస్తున్నారా వంటి వివరాలను సమగ్రంగా సేకరించి ఖచ్చితమైన సమాచారంతో మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని బి.ఎల్.ఓలకు తెలిపారు. అనంతరం పర్సెప్షన్ మానిటరింగ్ యూనిట్ యాప్ ను పరిశీలించి స్వర్ణ వార్డు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల పనితీరు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ఉపయోగించే మానిటరింగ్ వ్యవస్థ పర్సెప్షన్ మానిటరింగ్ యూనిట్ యాప్ అన్నారు. ఈ యాప్ ద్వారా అధికారులు సాధారణంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా, సచివాలయ సిబ్బంది పనితీరు ఎలా ఉంది, సంక్షేమ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయి, ఫిర్యాదులు లేదా సమస్యలు ఉన్నాయా, గ్రామ/వార్డు స్థాయిలో సేవల నాణ్యత యాప్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రజల స్పందనను నేరుగా సేకరించి, ప్రభుత్వ సేవలను మెరుగుపరచడానికి దోహద పడుతుందన్నారు. అలాగే "మనమిత్ర" యాప్ వినియోగం ఆశించిన స్థాయిలో పెరగకపోవడంపై అధికారులను ప్రశ్నించి, ప్రజల్లో యాప్ వినియోగంపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

**మూగజీవాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మూగజీవాలకు త్రాగునీరు, ఆహారం అందించేందుకు మున్సిపల్ మరియు పశుసంవర్ధక శాఖలు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వర్ణ వార్డు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన నీటి టబ్బులను తనిఖీ చేసి, పట్టణంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా మూగజీవాల కోసం నీటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటిని తాగడానికి అక్కడకు వచ్చిన ఆవులకు జిల్లా కలెక్టర్ స్వయంగా అరటిపళ్లను తినిపించారు. టబ్బులను ప్రతిరోజూ శుభ్రపరిచి అనంతరం కొత్త నీటిని నింపాలని సూచించారు. పశుపక్షాదుల పట్ల ప్రజలు దయతో మెలిగి వాటి దాహార్తిన తీర్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కోటిలింగరాజు, సహాయ మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, స్వర్ణ వార్డు సెక్రటరీ రుద్ర గుప్త, స్వర్ణ వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కే.ఎస్ పల్లి పీహెచ్ సీ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ మరియు ఎమ్మెల్యే.

**గిద్దలూరు, ఉషశ్రీ.** గిద్దలూరు నియోజకవర్గం కృష్ణం శెట్టి పల్లె గ్రామంలో ఉండే పీహెచ్సీ కేంద్రాన్ని కలెక్టర్ విజయ సునీత జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సందర్శించినారు . ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మరియు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద , ట్రైబల్ చెంచు, గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలకోసం వారికి మెరుగైన వైద్యం అందించాలని సంజీవిని డిజిటల్ నర్వ్ సెంటర్ అనగా పేషెంట్ వ్యాధి స్థితిని గురించి డేటా బేస్ రూపంలో పొందుపరచి వారికి తగు కాలానికి అనుగుణంగా వైద్యం అందించి తగు జాగ్రత్తలు అందించి సంబంధిత డాక్టర్ లకు అందించడం జరుగుతుంది అని, వ్యాక్సిన్ ను కానీ గర్భిణీ స్త్రీలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యాది ని బట్టి ఎ× వెరిఫికేషన్ జరుగుతుంది అని మన గిద్దలూరు నియోజకవర్గంలోని పి . హెచ్.సి.లలో దీనిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం మన ప్రాంత వాసుల అదృష్టం అని తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటుగా వైద్య అధికారులు , రెవెన్యూ అధికారులు, పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా గోవిందరాజస్వామివారి గరుడసేవ





- గరుడవాహనంపై దివ్యమంగళ రూపంలో భక్తులను కటాక్షించిన గోవిందుడు...
- గోవింద నామస్మరణలతో మారుమోగిన తిరుపతి మాడవీధులు



**తిరుపతి, (ఉషశ్రీ )మే 27:** శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన బుధవారం రాత్రి నిర్వహించిన గరుడవాహనసేవ అత్యంత వైభవోపేతంగా జరిగింది. గరుడవాహనంపై విహరించిన గోవిందరాజస్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. సర్వాభరణ భూషితుడై, దివ్యకాంతులు వెదజల్లుతూ గరుత్మంతునిపై వెలసిన గోవిందుడు భక్తులను మంత్రముగ్ధులను చేశారు. “గోవిందా... గోవిందా...” నామస్మరణలతో తిరుపతి మాడవీధులు ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో గరుడవాహనసేవకు విశిష్టమైన స్థానం ఉందని పండితులు పేర్కొన్నారు. గరుడవాహనంపై దర్శనమిచ్చే స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శిస్తే మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. వేదాలు గరుడుడిని వేదస్వరూపుడిగా వర్ణించాయని, ఆయన రెక్కలు వేదాల నిత్యత్వానికి ప్రతీకలని వివరించారు. గరుడుని సేవాభావం, మాతృభక్తి, సత్యనిష్ఠ, నిష్కళంకత సమాజానికి ఆదర్శమని తెలిపారు. జ్ఞానవైరాగ్యాలను కోరుకునే భక్తులు గరుడసేవను దర్శిస్తే అభీష్టసిద్ధి కలుగుతుందని విశ్వసిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాలతో మాడవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అలాగే తమిళనాడు రాష్ట్రం తిరువంద్రవూరుకు చెందిన శ్రీ భాష్య కార్ల కైంకర్య ట్రస్ట్ వ్యవస్థాపకుడు దినేష్ కుమార్ ఎనిమిది గొడుగులను టీటీడీ అధికారులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# గరుడసేవకు అపూర్వ మహిమాన్వితం..

- అన్నగారికి శ్రీనివాసుడి అమూల్య నగల కానుక
- రూ.71 లక్షల దివ్యాభరణాలతో గోవిందరాజస్వామివారి అలంకారం...
- వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య వైభవంగా నగల ఊరేగింపు



**తిరుపతి, (ఉషశ్రీ )మే 27:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన గరుడసేవ మహోత్సవం అపూర్వ ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. ఈ పవిత్ర సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరపున తన అన్నగారైన గోవిందరాజస్వామివారికి సుమారు రూ.71 లక్షల విలువైన నాలుగు దివ్య ఆభరణాలను భక్తి పూర్వకంగా సమర్పించడం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. తిరుమలలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి నుంచి గోవిందరాజస్వామివారికి ఈ ప్రత్యేక నగల కానుక అందించడం ఆలయ సంప్రదాయంలో అత్యంత విశిష్ట ఘట్టంగా భావిస్తున్నారు. గరుడసేవ రోజున అన్నదమ్ముల ఆధ్యాత్మిక అనుబంధానికి ప్రతీకగా ఈ దివ్యాభరణాల సమర్పణ జరగడం భక్తుల్లో విశేష భక్తి భావాన్ని రేకెత్తించింది. ఈ దివ్యాభరణాల్లో సాధారణ రాళ్లతో అలంకరించిన బంగారు గుండు పతకం, ఒక జత బంగారు పతకాలు, బంగారు కాసుల మాల ఉన్నాయి. ఈ అమూల్య నగలతో అలంకరించబడిన గోవిందరాజస్వామివారు గరుడవాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనుండటంతో ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడుతున్నాయి. స్థానిక శ్రీ ఎదురు ఆంజనేయ స్వామి టెంపుల్ నుంచి ఈ ఆభరణాలను తిరుమల ఆలయ డిప్యూటీ ఈవో ఎం. లోకనాథం ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య ఘనంగా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. నగల ఊరేగింపు సాగిన మార్గమంతా భక్తులు గోవింద నామస్మరణలతో మారుమోగించారు. అంతకుముందు తిరుమల నుండి అలిపిరి, కోమలమ్మ సత్రం మీదుగా బంగారు నగలను శోభాయాత్రగా ఎదురు ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి గోవిందరాజస్వామి ఆలయానికి తీసుకువచ్చి ఆలయ అధికారులకు అప్పగించారు. స్వామివారికి నూతన వస్త్రాలు, తిరువడిని కూడా ప్రత్యేక శోభాయాత్రగా ఆలయానికి తీసుకురావడం కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చింది. ఏనుగులు, గుర్రాలు, రంగురంగుల నృత్య బృందాలు, కోలాట కళాకారుల విన్యాసాలు గరుడసేవ మహోత్సవాన్ని కనుల పండువగా మార్చాయి. తిరుపతి వీధులన్నీ భక్తిరసంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, తిరుమల ఆలయ బొక్కసం సూపరింటెండెంట్ వి.ఆర్. గురురాజస్వామి, ఏవీఎవ్వోలు శ్రీనివాసరావు, రాజశేఖర్, ఎం.ఎస్. కృష్ణన్, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జూన్ 5 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నద్ధత



**ఎన్‌టీఆర్ జిల్లా,(ఉషశ్రీ )మే 27:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి జూన్ 5 నుంచి 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. అనంతరం జూన్ 15 నుంచి జులై 14 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు. త్వరలో ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో కలెక్టర్ బుధవారం కంచికచర్లలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలతో మాట్లాడి ఆ ప్రాంత ఓటర్ల జాబితా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా కార్యక్రమాన్ని అమలు చేస్తామని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే ప్రక్రియ కూడా చేపడతామని తెలిపారు. ఈ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాల సహకారంతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటనలో నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్, తహసీల్దార్ వి.మానస తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి : బుద్దె రాజా



**విజయవాడ, (ఉషశ్రీ )మే 27:** ఆప్కాస్ కార్మికులందరికీ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. బుధవారం ఏలూరు రోడ్డులోని రెహమాన్ పార్క్ సమీపంలో 23వ డివిజన్ సానిటరీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024 వరకు ఆప్కాస్ కార్మికులకు అమ్మ ఒడి సహా పలు సంక్షేమ పథకాలు వర్తించేవని, కానీ ప్రస్తుతం ఏ ఒక్క పథకం కూడా కార్మికులకు అందడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకపోగా, ఇప్పటికే ఉన్న అవకాశాలను కూడా నిలిపివేస్తోందని అన్నారు. గత సంవత్సరం “తల్లికి వందనం” పథకాన్ని ఆప్కాస్ కార్మికులందరికీ వర్తింపజేస్తామని ప్రభుత్వం ప్రకటించి జీవో విడుదల చేసినప్పటికీ, అమలులో మాత్రం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని, కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేసుకుని ఆప్కాస్ కార్మికులందరికీ తల్లికి వందనం సహా ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్‌వీఎస్ చలం తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో సానా సతీష్ బాబు భారీ విరాళం




**అమరావతి,(ఉషశ్రీ )మే 27:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు వేడుకల్లో భాగంగా పార్టీని ఆర్థికంగా, సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, దాతలు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు సాన సతీష్ బాబు పార్టీ అభివృద్ధి కోసం రూ.1.5 కోట్ల భారీ విరాళాన్ని అందజేశారు. మహానాడు వేదికపై పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విరాళదాతల జాబితాను స్వయంగా చదివి వినిపిస్తూ సానా సతీష్ బాబు సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. “పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలపడేందుకు, కార్యకర్తల సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇలాంటి ఆర్థిక సహకారం ఎంతో అవసరం. సతీష్ బాబు పార్టీ ఆశయాలను గౌరవిస్తూ ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారు” అని చంద్రబాబు పేర్కొన్నారు. సానా సతీష్ బాబు అందించిన విరాళం కేవలం ఆర్థిక సహకారం మాత్రమే కాకుండా, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న అచంచల నిబద్ధతకు నిదర్శనమని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేయడం, క్షేత్రస్థాయిలో కమిటీల ఏర్పాటు, ప్రజా ఉద్యమాల నిర్వహణకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయని తెలిపారు. పార్టీ పట్ల నాయకులు చూపిస్తున్న ఈ ఆదరణ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. విరాళదాతల పేర్లను బహిరంగంగా ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తిదాయక వాతావరణం ఏర్పడుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# జిల్లాలో ఘనంగా టిడిపి మహానాడు

### *పలు క్లస్టర్ ల మహానాడులో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి*

**అమలాపురం, మే 27 ( ఉష శ్రీ ప్రతినిధి )** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మహానాడు పండుగ మొదటి రోజు ఘనంగా జరిగిందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అన్నారు. డిజిటల్ పద్ధతిలో జరిగిన ఈ మహానాడులో ఎంపీ హరీష్ రావులపాలెం, గన్నవరం నియోజకవర్గం, రాజోలు నియోజకవర్గం, అమలాపురంలో జరిగిన క్లస్టర్ మహానాడు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎంపీ హరీష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గ పరిధిలో ఘనంగా టిడిపి మహానాడు



**రాజోలు మే 27, ( ఉష శ్రీ ప్రతినిధి )** మలికిపురం. స్త్రీ శక్తి ప్రధాన థీమ్ గా తెలుగుదేశం పార్టీ అధిష్టానం వర్చువల్ పద్ధతిలో నిర్వహిస్తున్న మహానాడు క్లస్టర్ 4, 5, 6 పరిధిలో రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం మలికిపురం, లక్కవరం పడమటిపాలెం గ్రామాలలో క్లస్టర్ ఇన్చార్జ్ లు శ్రీమతి బందెల పద్మ శ్రీమతి మంగిన భూదేవి రాపాక ఆనంద్ కుమార్ ల ఆధ్వర్యంలో జరుగుతున్న పసుపు పండుగ మహానాడు కు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొని మొదటిగా పార్టీ జెండా ఆవిష్కరించి, మా తెలుగు తల్లి గీతాలాపన అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వర్చువల్ గా జరుగుతున్న మహానాడు ను డిజిటల్ స్క్రీన్ పై నాయకులు కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గెడ్డం సింహ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాసరావు, జిల్లా పార్టీ కార్యదర్శి రాపాక నవరత్నం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి అడబాల యుగంధర్ మండల పార్టీ అధ్యక్షులు అడబాల సాయిబాబా, గోనిపాటి రాజు, మంగెన రాధాకృష్ణ, చెల్లింగి సీతామహాలక్ష్మి సత్యనారాయణ, కాకి లక్ష్మీదేవి లక్ష్మణ్, అడబాల రమాదేవి శేషారావు, ముత్యాల దుర్గాదేవి శ్రీనివాస్, శ్రీమతి చెల్లుబోయిన హేలిన, పిండి సత్యనారాయణ, జంపన వెంకట సత్యనారాయణ రాజు, గుత్తుల ఉమామహేశ్వరరావు, బోణం సాయిరాం, అడబాల సంజయ్, యెనుముల నాగు, కొల్లాటి సత్యనారాయణ, చట్టాల సూర్యనారాయణ, మట్ట అనంతలక్ష్మి, ఉండు నేను నాగేశ్వరరావు, పితాని దుర్గా ప్రసాద్, చెవ్వాకుల వెంకటరత్నం వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, క్లస్టర్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు సానుభూతిపరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుక్కలకు ఆహారం పెట్టడంపై వివాదం.. ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

## గాయపరిచిన కేసులో నిందితులకు కఠిన కారాగార శిక్ష విధించిన కోర్టు

**విజయవాడ, (ఉషశ్రీ ) మే 27:** కుక్కలకు ఆహారం పెడుతున్న వ్యక్తిపై అకారణంగా దాడి చేసి గాయపరిచిన కేసులో ఇద్దరు నిందితులకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ విజయవాడ 2వ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 636/2019 కేసులో నిందితులైన కృష్ణలంక నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన మల్లెల శివకాసులు (38), ఖాజా శివాజీ (42)లపై నేరం రుజువైనట్లు కోర్టు నిర్ధారించింది. దీంతో బుధవారం జడ్జి నెట్టం రాధిక ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించారు. జరిమానా మొత్తంలో నుంచి బాధితుడికి రూ.9 వేల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. పోలీసుల వివరాల ప్రకారం.. 2019 డిసెంబర్ 19న రాత్రి సమయంలో ఫిర్యాదుదారు తన నివాస ప్రాంతమైన నెహ్రూనగర్‌లో కుక్కలకు ఆహారం పెడుతుండగా అక్కడే మద్యం సేవిస్తున్న నిందితులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ గొడవకు దిగారు. అనంతరం కర్రలతో దాడి చేసి చేతులకు గాయాలు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అప్పటి కృష్ణలంక ఎస్‌ఐ సేకరించిన ఆధారాల మేరకు 2020 జనవరి 5న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారణలో ఐదుగురు సాక్షులను పరీక్షించగా నిందితులపై ఆరోపణలు రుజువయ్యాయి. ఈ కేసులో సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.సత్యవాణి వాదనలు వినిపించగా, సి.ఎం.ఎస్ ఇన్‌స్పెక్టర్ పి.జగదీశ్వరరావు, ప్రస్తుత కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వి.నాగరాజు, సి.ఐ సి.హెచ్.ప్రకాశ్ మరియు సిబ్బంది కేసు పర్యవేక్షణలో కీలకంగా వ్యవహరించారు.

# టాక్టికల్ అర్బనిజంపై చిరు వ్యాపా-రులకు పోలీసుల కౌన్సిలింగ్

- రోడ్డుపై అడ్డదిడ్డంగా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు
- మూడవ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ హెచ్చరిక



**విజయవాడ, (ఉషశ్రీ )మే 27:** నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా టాక్టికల్ అర్బనిజం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ షీరిన్ బేగం సూచనలతో మూడవ ట్రాఫిక్ ఏసీపీ శ్రీవేద పర్యవేక్షణలో మూడవ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తన సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రకట్ట డౌన్ ప్రాంతాల్లోని చిరు వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా ఉంచి విక్రయిస్తున్న వివిధ రకాల వస్తువులను తొలగించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా వ్యాపారాలు నిర్వహించవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పోలీసులకు సహకరిస్తూ వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారులకు పోలీసులు సూచించారు. నగరంలో ట్రాఫిక్ సౌకర్యవంతంగా ఉండేందుకు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు.


# ఖైదీలకు న్యాయం చేరువ చేయడమే ధ్యేయం

## పార్వతీపురం సబ్ జైలులో న్యాయ సేవా శిబిరం ప్రారంభం



**పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జి. ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి, మే 27:-** జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో ఉచిత న్యాయ సహాయం అందించి, వారి హక్కులపై అవగాహన కల్పించడం ప్రతి న్యాయ సేవా సంస్థ బాధ్యత అని రెండవ జిల్లా అదనపు న్యాయమూర్తి, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు శ్రీమతి ఎం. మాధురి అన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు బుధవారం పార్వతీపురం సబ్ జైలులో ఏర్పాటు చేసిన న్యాయ సేవా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు, బంధువులకు అవసరమైన న్యాయ సేవలు, ప్రభుత్వ పథకాలపై మార్గనిర్దేశం చేసేందుకు ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్ సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సబ్ జైలును సందర్శించిన ఆమె ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రిమాండ్‌లో ఉన్న ప్రతి ముద్దాయికి ఉచిత న్యాయ సహాయం అందించడం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ఎవరూ న్యాయవాది లేకుండా ఉండకూడదని, అవసరమైతే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైదీల పట్ల ఎటువంటి వివక్ష చూపరాదని, అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జైలులో కొనసాగుతున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల పనితీరును పరిశీలించి, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలు వంటగది, భోజనశాల, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసిన ఆమె ఆహార పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఖైదీలు నేరప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా మారాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ జైల్ సూపరింటెండెంట్ జి. రాము, ప్యానల్ న్యాయవాది టి. జోగారావు, పారా లీగల్ వాలంటీర్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జి ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి, మే 27:** జిల్లాలో రానున్న ఐదు రోజుల పాటు తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ విడుదల చేసిన హీట్ ఇండెక్స్ ఫోర్‌కాస్ట్ అడ్వైజరీ ప్రకారం జిల్లాలోని 15 మండలాలు డేంజర్ కేటగిరీలో ఉన్నాయని తెలిపారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని, కొమరాడ, వీరఘట్టం, బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి, పాలకొండ మండలాల్లో 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 54 డిగ్రీల సెల్సియస్ వరకు హీట్ ఇండెక్స్ నమోదయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని, ఎండలో పనిచేసే వారు తల కప్పుకునే విధంగా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

# రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మందికి లబ్ధి

**అమరావతి,( ఉషశ్రీ )మే 27:** యౌవన బాలికల ఆరోగ్య పరిరక్షణ, మెన్స్ట్రువల్ హైజీన్‌పై అవగాహన పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య ఒ కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "బాలికా రక్ష కార్యక్రమం" రాష్ట్రవ్యాప్తంగా మంచి ఫలితాలు ఇస్తోందని అధికారులు తెలిపారు. 2026 మే 28న నిర్వహించనున్న "మెన్స్ట్రువల్ హైజీన్ డే" సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారులకు సూచనలు జారీ చేశారు. ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న రాష్ట్రీయ కిశోర్ స్వాస్థ్య కార్యక్రమం (=ఖూఖ)లో భాగంగా "మెన్స్ట్రువల్ హైజీన్ స్కీమ్ (వీూ)" కీలక కార్యక్రమంగా కొనసాగుతోంది. భారత ప్రభుత్వం 2011లో 17 రాష్ట్రాల్లోని 107 జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల యౌవన బాలికలకు "ఫ్రీడేస్" బ్రాండ్ పేరుతో ఆరు శానిటరీ న్యాప్కిన్ల ప్యాక్‌ను రూ.6 సబ్సిడీ ధరకు అందించే విధంగా ఈ పథకం ప్రారంభమైంది. 2014 నుంచి జాతీయ ఆరోగ్య మిషన్ (చీవీ) ద్వారా రాష్ట్రాలకు నిధులు విడుదల చేస్తూ వికేంద్రీకృత విధానంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శానిటరీ న్యాప్కిన్ల కొనుగోలు, సరఫరా బాధ్యతలను పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తుండగా, కార్యక్రమ పర్యవేక్షణను ఆరోగ్య శాఖ చేపడుతోంది. రాష్ట్రంలో ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతున్న బాలికల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతోంది. 2021లో 5 లక్షల మంది లబ్ధి పొందగా, 2022 మరియు 2023లో 12.5 లక్షల మంది, 2024 మరియు 2025లో సుమారు 13 లక్షల మంది బాలికలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రారంభంలో ఆశా కార్యకర్తల ద్వారా శానిటరీ న్యాప్కిన్ల పంపిణీ చేపట్టగా, ప్రస్తుతం ప్రభుత్వ మరియు ప్రభుత్వ అనుబంధ పాఠశాలలు, హాస్టళ్లలో 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ప్రతి నెల 10 శానిటరీ న్యాప్కిన్లను ఉచితంగా ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్నారు. 2024లో మెన్స్ట్రువల్ హైజీన్ స్కీమ్‌కు "బాలికా రక్ష కార్యక్రమం"గా పునర్నామకరణం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో ఋతుక్రమంపై ఉన్న అపోహలు, సంకోచాలను తొలగించడం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంపొందించడం, ఆత్మవిశ్వాసం మరియు పాఠశాల హాజరు మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇదే సమయంలో వాడిన శానిటరీ న్యాప్కిన్లను సురక్షితంగా నిర్వీర్యం చేయడానికి పాఠశాలలకు పొగరహిత ఇన్సినిరేటర్లను పంపిణీ చేసినట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ చర్యల ద్వారా శు భ్రతతో పాటు పర్యావ మెన్స్ట్రువల్ హైజీన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కౌన్సెలింగ్ సెషన్లు, ×జుజ కార్యక్రమాలు, అడోలెసెంట్ హెల్త్ ఒ వెల్నెస్ డేస్, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బాలికల ఆరోగ్యం, పోషకాహారం, శానిటరీ న్యాప్కిన్ల వినియోగం, సురక్షిత పారవేతపై అవగాహన కల్పించనున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (చీఖీనూ) గణాంకాల ప్రకారం కూడా ఈ కార్యక్రమం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 15–24 సంవత్సరాల మహిళల్లో శానిటరీ ప్యాడ్ల వినియోగం చీఖీనూ–4 (2015–16)లో 56 శాతం ఉండగా, చీఖీనూ–5 (2019–20)లో అది 69 శాతానికి పెరిగింది. అదే సమయంలో గుడ్డ వినియోగం 43 శాతం నుంచి 36 శాతానికి తగ్గింది. ఆరోగ్య శాఖ "పీరియడ్ ఫ్రెండ్లీ సొసైటీ" నిర్మాణానికి కట్టుబడి ఉందని పేర్కొంది. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఫ్లిప్‌చార్ట్స్, ×జుజ మెటీరియల్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి వారం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అడోలెసెంట్ హెల్త్ కౌన్సెలర్లు యౌవన బాలబాలికలకు ఆరోగ్య సేవలు, కౌన్సెలింగ్ అందిస్తున్నారు. భవిష్యత్తులో–ూ× ఆధారిత అవగాహన కార్నర్లు ఏర్పాటు చేయడం, బాలికల ఋతుక్రమ ఆరోగ్య ట్రాకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం వంటి ఆధునిక చర్యలను కూడా అమలు చేసేందుకు ఆరోగ్య శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# జూన్ 1న తునిలో సీఎం చంద్రబాబు పర్యటన





**తుని, మే 27: (ఉష శ్రీ ప్రతినిధి ):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగం మరియు కూటమి నేతలు అప్రమత్తమయ్యారు. జూన్ 1న సీఎం రాక ఖరారు కావచ్చన్న సమాచారం నేపథ్యంలో, పర్యటనను విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ?సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం తేటగుంటలోని తన క్యాంప్ కార్యాలయంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మరియు ప్రభుత్వ విప్ యనమల దివ్య.. పార్టీ ముఖ్యనేతలు, పోలీసు అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా తుని మండలం చామవరంలో జరగనున్న 'ప్రజాదర్బార్' మరియు 'పెన్షన్ల పంపిణీ' కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**పోలీసుల పర్యవేక్షణ:** సీఎం పర్యటన నేపథ్యంలో భద్రతా పరమైన అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. డీఎస్పీ నేతృత్వంలోని పోలీసు బృందం హెలిపాడ్ ఏర్పాటు కోసం ప్రతిపాదిత స్థలాలను పరిశీలించింది. ప్రోటోకాల్ ప్రకారం భద్రతా ఏర్పాట్లు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

**ఆసక్తి రేపుతున్న భేటీ:** సీఎం పర్యటన ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, యనమల రామకృష్ణుడిని కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో రాజకీయ సమీకరణలు మారుతున్న తరుణంలో వీరిద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతోనే గోదావరి కలుషితం

## కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి




**రాజమహేంద్రవరం, మే 27: (ఉష శ్రీ ప్రతినిధి)** గోదావరి నది కలుషితం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేసారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెంకటనగరం తూర్పు లంకలో పర్యటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. స్థానిక మున్సిపల్ కాలనీ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో టీకే మాట్లాడుతూ ఇక్కడి ప్రజా ప్రతినిధుల వైఫల్యం కారణంగానే పేపర్‌మిల్లు వ్యర్థాలు గోదావరిలో కలుస్తున్నాయని విమర్శించారు. సిఎసఆర్ నిధులు 10 కోట్లను అడిగిన వారికి లేదనకుండా మిల్లు యాజమాన్యం అధికారులతో సహా అందరికి పంపకాలు చేస్తోందని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేసారని, అయితే అది శాశ్వత ప్రాతిపదికన ఫలితాలు ఇచ్చేలా ఉండాలని, గోదావరి పుష్కరాల నాటికి గంగా నది తరహాలో పరిశుభ్రమైన నీరు ప్రవహించేలా చూడాలని కోరారు. తాను చేసిన 46 రోజుల దీక్ష వల్లనే 95 కోట్లు నిధులు విడుదలయ్యాయని, ఆ నిధులతో రూరల్ నియోజకవర్గంలో ఎస్‌టిపి ప్లాంట్ కడుతున్న విషయం కూడా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి తెలియకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు వెంకటనగరం తూర్పు లంకకు వెళ్లి అక్కడ జరుగుతున్న కాలుష్యాన్ని చూసే సాహసం ఎవరూ చేయలేదని పవన్ కళ్యాణ్ చేసిన పని నిజంగా అభినందనీయమన్నారు. అయితే శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించకపోతే పేపర్ మిల్లు పూర్తిగా చెరువుల్లో కాకుండా గోదావరిలోనే రసాయనాలు వదిలి పెడుతుందనే అనుమానాలు కూడా ఉన్నాయని వ్యాఖ్యానించారు. దక్షిణ కాశీ ఉన్న గోదావరిలో పుణ్యస్నానం చేసిన భక్తులు ఆచమనం చేసుకునేలా నీరు పరిశుభ్రంగా ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రజా ప్రతినిధుల వల్ల సాధ్యం కానీ పనిని ప్రజలకు తనకు అవకాశం ఇస్తే ఖచ్చితంగా చేసి తీరతామన్నారు. అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ గోదావరి కాలుష్యంపై పవన్ కళ్యాణ్ ఇప్పుడే నిద్రలేచినట్టుగా ఉందని, గోదావరి పరిరక్షణ సమితి తరపున టీకే విశ్వేశ్వరరెడ్డి 46 రోజులు దీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేసారు. కాలుష్యంపై ఇలా హడావుడి చేయడం ఆ తరువాత మళ్లీ యాజమాన్యం వద్ద సరెండర్ కావడం కొకొల్లలుగా ఉన్నాయని ఆరోపించారు. ప్రజలకు మేలు చేసే వ్యవహారం ఏ పార్టీ చేసినా అందరూ కలిసి రావాలని కోరారు. కొందరు నాయకులు తామే గోదావరి కలుషితం కాకుండా కాపాడటానికి ఆందోళనలు చేసినట్టుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవత సుధాకర్, డాక్టర్ వీరభద్రరావు, డాక్టర్ రాజశేఖర్, తాడి సూరిబాబు, బర్రె సుబ్రహ్మణ్యం, సింధియా రాణి, రామలక్ష్మి, జి.రాజు, గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు నెల్లి అప్పారావు, ఎస్.వి.వి. రెడ్డి, కే.ఎస్.పట్నాయక్, బి.అప్పారావు, చండ్రు వీరభద్రరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రజక వర్గ అభ్యున్నతికి కృషి చేయాలి : వెలంపల్లి శ్రీనివాసరావు




**విజయవాడ, (ఉషశ్రీ )మే 27:** ఎన్టీఆర్ జిల్లా వైసిపి రజక విభాగం అధ్యక్షులుగా ఉకోటి శేషగిరి, కృష్ణా జిల్లా వైసిపి రజక విభాగం అధ్యక్షులుగా లింగాల శోభన్ బాబు నియమితులయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం వారు బుధవారం విజయవాడలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఉకోటి శేషగిరి, లింగాల శోభన్ బాబు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, అలాగే మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెలంపల్లి శ్రీనివాసరావు నూతన అధ్యక్షులను సాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రజక సామాజిక వర్గాన్ని ఐక్యంగా తీసుకెళ్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని నూతన అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.




# సమాచార శాఖలో కొత్త ఊపు

## ప్రజల దాకా ప్రభుత్వ సమాచారాన్ని మరింత వేగంగా తీసుకెళ్తా

- అదనపు సంచాలకులు (ఇంచార్జి)గా బాధ్యతలు స్వీకరించిన పోతుల కిరణ్ కుమార్
- "ప్రతి పోస్టింగ్ నాకు ఒక పాఠశాలే" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు





**విజయవాడ, (ఉషశ్రీ )మే 27**
ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దాకా మరింత సమర్థవంతంగా చేరేలా సమాచార వ్యవస్థను బలోపేతం చేయడమే తన లక్ష్యమని సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు (ఇంచార్జి)గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం తనలో మరింత బాధ్యతాభావాన్ని పెంచిందని, ప్రజా సమాచార వ్యవస్థను ఆధునికంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. బుధవారం విజయవాడలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాఖ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యాలయ వాతావరణం ఆత్మీయతతో నిండిపోయింది.

**"ప్రతి బాధ్యత నన్ను తీర్చిదిద్దింది" :** బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. సమాచార శాఖలో తన ప్రయాణం సాధారణ ఉద్యోగిగా మొదలై, నేడు అదనపు సంచాలకుల స్థాయికి చేరుకోవడం వెనుక సహచరుల సహకారం, అధికారుల ప్రోత్సాహమే కారణమన్నారు. "ప్రతి పోస్టింగ్ నాకు ఒక కొత్త అనుభవాన్ని నేర్పింది. ప్రతి బాధ్యత ఒక పాఠశాలలా మారింది. నేర్చుకుంటూ, సేవ చేస్తూ ముందుకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగిని కుటుంబ సభ్యుల్లా భావిస్తూ, సమన్వయంతో పనిచేసే వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు శాఖ ప్రతిష్ఠ పెరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

**ప్రజల దాకా ప్రభుత్వ సమాచారం వేగంగా:** ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ పాత్ర మరింత కీలకమైందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, పారదర్శక సమాచారాన్ని వేగంగా అందించడం, మీడియాతో సమన్వయం బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానన్నారు. సామాజిక మాధ్యమాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, గ్రామీణ కమ్యూనికేషన్ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి ప్రభుత్వ సమాచారాన్ని ప్రతి ఇంటికీ చేరేలా చేయాలని తన ఆలోచనగా వెల్లడించారు.

**శాఖలో సానుకూల వాతావరణం:** పోతుల కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించడంతో సమాచార శాఖలో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు అధికారులు, సిబ్బంది అభిప్రాయపడ్డారు. అనుభవజ్ఞుడైన అధికారి నాయకత్వంలో శాఖ మరింత చురుకుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్ టి. నాగరాజ్, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, పి. రాజశేఖర్, డాక్టర్ కె. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, గణాంక విభాగం అధికారి నాగరాజు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

**"సమాచారం ప్రజలకు చేరితేనే పాలన సార్థకం" :** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే సమాచార వ్యవస్థ బలంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా శాఖను మరింత ప్రజాకేంద్రీకృతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పోతుల కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. సమాచారాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా ప్రజలతో ప్రభుత్వానికి మధ్య వారధిగా సమాచార శాఖ పనిచేయాలన్నదే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

# తెలుగుజాతికి గర్వకారణం ఎన్టీఆర్

**రామచంద్రపురం, మే 27 ( ఉష శ్రీ ప్రతినిధి ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురంలో క్లస్టర్-1, క్లస్టర్-2 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న "మహానాడు " పండుగ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తన స్వగృహం నుంచి సైకిల్ తొక్కుతూ మహానాడు వేదిక వరకు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, కోక్లస్టర్, వార్డు కమిటీ నాయకులు, బూత్ కమిటీలు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడు వేదిక వద్ద మంత్రి సుభాష్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పసుపు జెండాలతో, పార్టీ నినాదాలతో ప్రాంతం మొత్తం సందడిగా మారింది. కార్యకర్తల ఉత్సాహం మధ్య మహానాడు ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి..జ్యోతి ప్రజ్వలన.. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... మహానాడు అనేది కేవలం రాజకీయ సభ మాత్రమే కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేద ప్రజల సంక్షేమం, తెలుగు వారి గౌరవం కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు, రైతులకు ప్రోత్సాహం, మహిళల సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. మహానాడు కార్యక్రమాలు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాలను మార్చేశారని ప్రశంసించారు. యువతకు స్ఫూర్తిగా, ప్రేరణగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గత వైసిపి పాలన అంతా చీకటిమయం, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్, పరిపాలన దక్షత, అపారమైన నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి విజయం చేకూర్చారన్నారు. అభివృద్ధి సంక్షేమశీ సమపాళ్లలో నిర్వహిస్తూ రాష్ట్రాన్నే అభివృద్ధి పథంలో తీనుకెళ్తున్నారన్నారు. చివరగా పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, నియోజకవర్గ పరిశీలకులు మజ్జి పద్మావతి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, క్లస్టర్ 2 ఇన్చార్జ్ కంచుమర్తి బాబురావు, క్లస్టర్ వన్ ఇన్చార్జి మేడిశెట్టి సూర్యనారాయణ, గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, జాస్తి విజయలక్ష్మి, ఏసుదాసు, కడియాల రాఘవన్, మేడిశెట్టి శేషారావు, గంగిరెడ్డి గౌరీ శంకర్, సలాది నాయుడు, గణేష్ శర్మ, కవల నానాజీ, దోమలపాటి విజయలక్ష్మి, నందూరి ఫణి కుమార్, గున్నం వినోద్, కొల్లా బత్తుల మురళి, వాసంశెట్టి చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు క్లస్టర్, కోక్లస్టర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజన విరామంలో కార్యకర్తలకు భోజనం వడ్డిస్తూ ప్రతి ఒక్కరిని ప్రేమగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపారు.



# పదవ తరగతి టాపర్స్ కు సిఐ సత్కారం



**ఆకివీడు:(ఉషశ్రీ) మే 27** ఎక్కువ మార్కులతో ఉన్నత ప్రమాణాలు సాధించే విద్యార్థులకు తను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటామని వారి అభివృద్ధికి తోడ్పడుతామని స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతిలో టాపర్స్ గా నిలిచిన పలువురు విద్యార్థులను పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ బుధవారం సర్కిస్పెక్టర్ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మార్కులు తెచ్చుకునే విద్యార్థులకు అవసరమైతే కళాశాలలో చేరేందుకు కూడా సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలియదని మాట్లాడుతూ అధికారులు తోపాటు విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా ప్రత్యేక దృష్టి సాధించడం మంచి పరిణామం అన్నారు అనంతరం స్థానిక బాలికల జడ్పీ హైస్కూల్ కు చెందిన 586 మార్కులు సాధించిన వి.యశస్వి, 582 సాధించిన ఎస్.రసజ్ఞ, జడ్పీ బాలుర్ హై స్కూల్ కి చెందిన 574 మార్కులు తెచ్చుకున్న ఎం కోవిఁ, 566 బి లీలా కృష్ణ నాయకర్, 565 మాకు సాధించిన ఏ మల్లికా సన్నిలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం కలిపి మండలంలో 592 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచిన కే షారోన్ రాజును సత్కరించే విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి నుంచి ప్రభుత్వ బడికి: దేవారంలో చైతన్య పరిచిన అధికారులు





**పోలవరం జిల్లా దేవీపట్నం మండలం ఉష శ్రీ ప్రతినిధి వెంకట్ 27.05.2026 దేవారం, :** దేవారం గ్రామంలో ఈరోజు విద్యార్థుల చేర్పింపు ఉద్యమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఐదేళ్లు నిండిన పది మంది చిన్నారులతో పాటు, ప్రస్తుతం ప్రైవేటు బడుల్లో చదువుతున్న మరో పన్నెండు మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు అధికారులు వెళ్లారు. మండల విద్యాధికారి ఒకరు త్రిమూర్తులు గారు, మండల విద్యాధికారి ఇద్దరు బాలు దొర గారు తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యా పథకాల గురించి వారికి వివరించారు. తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఒకరు త్రిమూర్తులు గారు, మండల విద్యాధికారి ఇద్దరు బాలు దొర గారు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు మధుసూదన రావు గారు, బడి కమిటీ అధ్యక్షులు బాపన్న దొర గారు, ప్రధానోపాధ్యాయులు మురళీధర్ గారు, సమూహ వనరుల సిబ్బంది శ్రీనివాస్ దొర గారు, ఆశా కార్యకర్త ఇందుమతి గారు, అంగన్‌వాడీ సహాయకురాలు గంగా భవాని గారు, గౌరి పార్వతి గారు, అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షేక్ షాంషూర్



**ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్** ప్రేమ, కరుణ,త్యాగం,మరియు మానవత్వానికి ప్రతీక అయిన పవిత్రమైన బక్రీద్( ఈద్-ఉల్ ఆదా ) పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అల్లా హే పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచం చలమైన విశ్వాసం, త్యాగనిరతిని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుంది. ఈ పవిత్రమైన రోజున మన అందరి జీవితాలలో ఆనందం, శాంతి, శ్రేయస్సు వెల్లి విరియాలని, అల్లా హే ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని కోరుకుంటూ కరుణా, ప్రేమ,త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత షేక్. షంషూర్

## పామూరు మండల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షేక్ గౌస్ బాషా



**ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్** ప్రేమ, కరుణ, త్యాగం, మరియు మానవత్వానికి ప్రతీక అయిన పవిత్రమైన బక్రీద్( ఈద్-ఉల్ ఆదా ) పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అల్లా హే పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచం చలమైన విశ్వాసం, త్యాగనిరతిని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుంది. ఈ పవిత్రమైన రోజున మన అందరి జీవితాలలో ఆనందం, శాంతి, శ్రేయస్సు వెల్లి విరియాలని, అల్లా హే ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని కోరుకుంటూ కరుణా, ప్రేమ,త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ షేక్ గౌస్ బాషా

## త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షేక్ హాజీ గౌస్



**ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్** ప్రేమ, కరుణ,త్యాగం,మరియు మానవత్వానికి ప్రతీక అయిన పవిత్రమైన బక్రీద్( ఈద్-ఉల్ ఆదా ) పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అల్లా హే పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచం చలమైన విశ్వాసం, త్యాగనిరతిని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుంది. ఈ పవిత్రమైన రోజున మన అందరి జీవితాలలో ఆనందం, శాంతి, శ్రేయస్సు వెల్లి విరియాలని, అల్లా హే ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని కోరుకుంటూ కరుణా, ప్రేమ,త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండలప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్

## కనిగిరి నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శు భాకాంక్షలు - దద్దాల నారాయణ యాదవ్



**ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియాసయ్యద్** వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ (ఈద్-ఉల్-అధా) చాలా పవిత్రమైన పండగని , మత సామరస్యానికి ప్రతీక అని, త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్తమానవాళికి శాంతి చేకూరాలని అల్లాని ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ పవిత్రమైన పండుగ మీ జీవితంలోకి త్యాగం, సహనం, శాంతి మరియు సంతోషాలను తీసుకురావాలని, అల్లాహ్ అనుగ్రహం ఎల్లప్పుడూ మీపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు..

# స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు- జీవో జారీ



**రాజమహేంద్రవరం,మే 27 ( ఉష శ్రీ ప్రతినిధి ) :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన విజయవంతమైందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం హుకుంపేట కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ సీఎం పర్యటనతో అధికార, స్థానిక యంత్రాంగం ఒక్కసారిగా అలెర్ట్ అవ్వడమే కాకుండా, అందరిలో ఒక సరికొత్త స్ఫూర్తి, జవాబుదారీతనం వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను ఎంత సమర్థవంతంగా నిర్వహించాలనే అంశంపై పూర్తి స్పష్టత, ఒక ఖచ్చితమైన రోడ్ మ్యాప్ సిద్ధమైందని, కాలుష్య రహితంగా పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ నాయకుడని, ఆయన సలహాలు, సూచనలను తానే కాకుండా స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాజకీయ నాయకత్వం సమర్థవంతంగా పాటిస్తామని, అది తమ బాధ్యతని అన్నారు.డిప్యూటీ సీఎం పర్యటనలో భాగంగా నల్లాఛానల్ నుండి గోదావరిలోకి డిశ్చార్జ్ అవుతున్న నీరును, కలుషితం అవుతున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారని మంత్రి తెలిపారు. పేపర్ మిల్లు నుండి విడుదల గోదావరి నదిలో వదులుతున్న వ్యర్థాలను చూసి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారని, ఈ క్రమంలో గట్టిగా పని చేయాలని తన, పర బేధం లేకుండా అందులో భాగస్వామ్యులైన వారికి సూచిస్తూ తనకు ఆదేశాలు జారీ చేశారని, ఆ ఆదేశాలను శిరోధార్యంగా పాటిస్తామని చెప్పారు.ఈ క్రమంలో గోదావరి కాలుష్య నివారణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (ూజదీ) ను నోడల్ ఏజెన్సీగా చేస్తూ, వివిధ శాఖల అధికారులతో కూడిన 'స్పెషల్ టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ ఉదయమే ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే సంబంధిత జీవో కూడా విడుదల చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో మాట లానే యాక్షన్ కూడా అంతే స్పీడ్ గా ఉంటుందని తెలిపారు. నదిని కలుషితం చేస్తున్న కారకాలను గుర్తించేందుకు త్వరలోనే సమగ్రమైన 'పొల్యూషన్ ఆడిట్' నిర్వహిస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా ప్రతిసారి జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజా రక్షణ, పర్యావరణ ప్రమాణాలను ఉల్లంఘిస్తే ఎంతటి పరిశ్రమనైనా ఉపేక్షించేది లేదని, నిన్న స్వయంగా డిప్యూటీ సీఎం, తాము కళ్లారా చూసి నీటి గాఢతను చెక్ చేస్తే పీహెచ్ విలువ 7 కంటే ఎక్కువగానే ఉందన్నారు. మున్సిపాలిటీకి ఆంధ్రా పేపర్ మిల్లు కట్టాల్సిన రూ.13 కోట్ల బకాయిలను నేటికీ కట్టలేదని, పలుమార్లు హెచ్చరించినా వారి నుండి సమాధానం లేదని, ఇకపై ఉపేక్షించే ప్రసక్తి లేదని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని మాస్ వార్నింగ్ ఇచ్చారు. పుష్కరాలు జరిగే 6 జిల్లాల పరిధి కోసం దాదాపు రూ. 8,500 కోట్లతో భారీ ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించామని, పనులు శరవేగంగా ప్రారంభించి నాణ్యతతో ఉండేలా చూస్తామన్నారు. పుష్కరాలు జరిగే జిల్లాల్లోని ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడుకి పంపించామని, ఆయన క్రోడీకరించిన అనంతరం పూర్తి కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం లు ప్రత్యేక శ్రద్ధ వహించి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించి ఇతోధికంగా నిధులు సమకూర్చాలని కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ తరపున రూ. 100 కోట్ల నిధులు ఇచ్చేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ చూపించడం సంతోషకరమన్నారు. దీనికోసం గ్రామాల్లో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి ఆయా ఘాట్లను బాగు చేసుకొని భక్తులకు సరైన పుణ్యస్నానం చేసేలా పంచాయతీరాజ్ శాఖ, గ్రామాలు, పరిపాలన విభాగాలు కలిసి యాక్షన్ ప్లాన్ తయారు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పుష్కరాలకు వచ్చే దాదాపు 10 కోట్ల మంది భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన జలాల్లో పుణ్యస్నానాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈసారి పుష్కరాలను పూర్తిగా 'ప్లాస్టిక్ రహితం'గా నిర్వహించాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. "ఏ ఘాట్‌లో స్నానం చేసినా ఒకే పుణ్యఫలం లభిస్తుందని భక్తులకు అవగాహన కల్పిస్తూ భక్తుల రద్దీని నియంత్రిస్తామన్నారు.చారిత్రాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరించాలన్న ఉద్దేశంతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, బ్రిడ్జిలంకను మరింత సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇటీవలే ఎఫ్ డీసీ కి ఛైర్మన్ , బోర్డు మెంబర్స్ ను నియమించామని, నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణ, ఫిల్మ్ ఫెస్టివల్స్ పై టీమ్ పని చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన నేతలు అత్తి సత్యనారాయణ, వై.శ్రీను, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలి.

### ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కంగల శ్రీనివాస్.



**దేవీపట్నం,మే 27.05.2026 ఉష శ్రీ ప్రతినిధి వెంకట్** పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు ఆదివాసీల ప్రజా సమస్యలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కంగల శ్రీనివాస్ మాట్లాడుతూ...తక్షణమే (టి.ఏ.సి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చి ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న 1917,1959,1/70 భూమి చట్టాలు,అటవీ హక్కుల చట్టం,పెసా చట్టం పటిష్టంగా అమలుకావాలంటే ఆదివాసుల స్వయం పాలన రాష్ట్రం సాధించుకున్నప్పుడే ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు.ఆ దిశగా ఆదివాసులు మలిదశ శాంతియుత ఉద్యమానికి ఆదివాసీ యువతి యువకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...పోలవరం నిర్వాసితులకు కొత్త చట్టం ప్రకారం శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని,ఏజెన్సీ మారు మూల గ్రామాలకు మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగ హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు మడి మురళి,భారత్ ఆదివాసీ పార్టీ మండల నాయకులు కుంజం రామన్న దొర,జిల్లా స్టీరింగ్ కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు చవలం విద్యాసాగర్,కారం రంగా రావు దొర,ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా మహిళ అధ్యక్షురాలు దూసరి కనకదుర్గ,ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,మడకం కృష్ణ దొర,కుంజం శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు,మహిళలు,యువతీ యువకులు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మహానాడు



**ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 27)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడు వేడుకను బుధవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో సీతారామపురంలోని ఎండిఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న మైదానం లో మండల టిడిపి నాయకులు ఘనంగా ప్రారంభించారు. ముందుగా పార్టీ స్థాపకుడు ఎన్టీఆర్ ఆదర్శాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం ప్రారంభమైంది. డిజిటల్ స్క్రీన్ ద్వారా రాష్ట్ర పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని వీక్షిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం చేసిన రాజకీయ తీర్మానాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చలను, ఆమోదిస్తున్న కీలక తీర్మానాలను తిలకించారు. మండలంలోని అన్ని పంచాయతీల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. మహానాడు వేదికగా పలు రాజకీయ అంశాలను చర్చించారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు రుచికరమైన సాంప్రదాయ వంటకాలతో ఉచితంగా భారీ ఎత్తున భోజ వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్, మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ తోకల రామచంద్ర, మాజీ కన్వీనర్ లు కప్పు ప్రభాకర్ రాజు, వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, ముత్తం శెట్టి చెన్నకేశవులు, సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, మండల యూత్ అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు, మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి, మండల టిడిపి నాయకులు జాషువా ఎడమ ప్రవీణ్ ఎడమ తిరుపతయ్య సంఘాల నాగేష్ చంద్రారెడ్డి సుమన్ పిడుగు రమేష్,మాజీ సర్పంచ్ లు భాగ్యమ్మ, ముత్తూరు వెంకట సుబ్బయ్య, ఆదెయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాం సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేసిన మేకపాటి



**ఉష శ్రీ వరికుంటపాడు ఉదయగిరి ప్రతినిధి బాలు** ఇస్లాంలో అత్యంత పవిత్రమైన పండుగ బక్రీద్ శుభాకాంక్షలు ముస్లిం సోదర సోదరీమణులకు వైయస్సార్సీపి ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ విశిష్టమైన ప్రాముఖ్యత కలిగిన త్యాగనిరతికి, బలిదానానికి ,దానధర్మాలకు ( ఖుర్బానీ)ప్రతీకా అని అన్నారు. ప్రవక్తకు ప్రత్యేకమైన బక్రీదు రోజున ముస్లిం సోదరులందరూ నమాజ్ లో పాల్గొని అల్లా కృపకు పాత్రులు కావాలని కోరారు.అందరూ అల్లా దయ కరుణ ప్రేమకు ప్రతీకగా జరిగే బక్రీదు పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

## మోపాడు గ్రామంలో ఘనంగా టిడిపి జెండా ఆవిష్కరణ/ మోరబోయిన నివాసంలో రెపరెపలాడిన పసుపు జెండా



**ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్** పామూరు మండలంలోని మోపాడు గ్రామపంచాయతీలో మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు యాదవ్ తన నివాసం పై బుధవారం తెలుగుదేశం పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. పార్టీ సిద్ధాంతాలు, అధినేత నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు పేదవాడి సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతానికి తాము నిరంతరం కృషి చేస్తామని రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. పామూరు పట్టణంలో 10వ క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శేషమా హాల్ లొ నిర్వహించినమహానాడు కార్యక్రమానికి విచ్చేసి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# పార్వతీపురం మన్యం జిల్లాలో మహానాడు వేడుకలు

**పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జే ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి మే 27:-** పార్వతీపురం నియోజకవర్గంలో ఘనంగా కొనసాగుతున్న టిడిపి మహానాడు పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర, నియోజకవర్గ పరిశీలకులు రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎమ్మెల్యే విజయ్ చంద్ర. అనంతరం మహానాడు నిర్వహిస్తున్న వేదిక వద్దకు చేరుకుని, డిజిటల్ వేదికగా జరుగుతున్న టిడిపి మహానాడు కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టిడిపి సిద్ధాంతాలను స్మరించుకుంటూ, మహానాడు వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఎమ్మెల్యే బోనాల విజయచంద్ర మాట్లాడుతూ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కొనియాడారు నందమూరి తారక రామారావు గారి విప్లవాత్మక సంక్షేమ పాలన -- తెలుగు జాతి గర్వకారణం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రజా సంక్షేమానికి కొత్త దారులు తీశారు. పేదలు, రైతులు, మహిళలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన పాలన సాగింది. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే ఎన్నో చారిత్రాత్మక పథకాలను అమలు చేశారు.లి



**రెండు రూపాయలకే కిలో బియ్యం:** ఎన్టీఆర్ గారి పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చే పథకం ఇదే. "పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన పాలన" అనే భావంతో 1983లో ?2 కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం లక్షలాది పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించింది. ప్రజలు ఆయనను ప్రేమగా "అన్న" అని పిలవడానికి ఇదే ప్రధాన కారణం.

**జనతా వస్త్రాల పథకం:** పేద ప్రజలకు తక్కువ ధరకే చీరలు, ధోవతులు అందించేందుకు జనతా వస్త్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆహారంతో పాటు కనీస అవసరమైన వస్త్రాలు కూడా అందించాలి అనే సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు.

**పేదల కోసం పక్కా గృహాలు:** ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో వేలాది పక్కా గృహాలను నిర్మించి అందించారు. నేటికీ గ్రామాల్లో కనిపించే "ఎన్టీఆర్ కాలనీలు" ఆయన సంక్షేమ పాలనకు చిరస్మరణీయ గుర్తులుగా నిలిచాయి.

**మహిళలకు ఆస్తి హక్కు:** మహిళా సాధికారత దిశగా దేశంలోనే ముందడుగు వేసిన నాయకుడు ఎన్టీఆర్ గారు. తండ్రి ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కు కల్పించే చట్టాన్ని తీసుకువచ్చి మహిళల గౌరవాన్ని పెంచారు. ఇది భారతదేశ చరిత్రలో ఒక సామాజిక విప్లవంగా నిలిచింది.

**తెలుగు గంగ ప్రాజెక్ట్ :** రాయలసీమ కరువు ప్రాంతాలకు సాగునీరు అందించడంతో పాటు చెన్నై నగరానికి తాగునీరు అందించాలనే మహత్తర లక్ష్యంతో తెలుగు గంగ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం కలిగింది.లి

**పటేల్ -- పట్వారీ వ్యవస్థ రద్దు :** గ్రామీణ ప్రజలను ఇబ్బంది పెట్టే పాతకాలపు పటేల్--పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పరిపాలనలో సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో మండల వ్యవస్థకు పునాదులు వేశారు.లి

**మహిళా విశ్వవిద్యాలయాలు మరియు విద్యాభివృద్ధి :** మహిళా విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు విశేష కృషి చేశారు.

**రైతులకు విద్యుత్ రాయితీ మరియు వ్యవసాయాభివృద్ధి :** వ్యవసాయం బలోపేతానికి రైతులకు తక్కువ ధరకే విద్యుత్ అందించే పథకాలను అమలు చేశారు. వ్యవసాయ పరపతి విధానం, సింగిల్ విండో బ్యాంకుల ద్వారా రైతులకు సులభ రుణ సదుపాయాలు కల్పించారు.లి

**ఆరోగ్య రంగంలో చిరస్మరణీయ సేవలు :** నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (చీ×మీా), దీ×==ణ హాస్పిటల్, ఋణ హాస్పిటల్ వంటి సంస్థల స్థాపనలో ఆయన దూరదృష్టి ప్రతిఫలించింది. వేలాది మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చేశారు.లి

**తిరుమల అన్నదానం -- సేవకు నాంది :** తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మహానుభావుడు ఎన్టీఆర్ గారే. లక్షలాది మంది భక్తులకు ఉచిత భోజనం అందించే ఈ కార్యక్రమం నేటికీ నిరంతరంగా కొనసాగుతోంది.లి

**మండల వ్యవస్థ ఏర్పాటు :** 1985లో తాలూకా వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీనివల్ల ప్రభుత్వ సేవలు గ్రామీణ ప్రజలకు దగ్గరయ్యాయి. పరిపాలనలో వేగం, పారదర్శకత పెరిగింది.

**బీసీ రిజర్వేషన్లు మరియు మహిళా సాధికారత :** బీసీ వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించడంతో పాటు మహిళలకు ఆస్తి హక్కు తీసుకువచ్చి సామాజిక న్యాయానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. తెలుగు సినిమా గర్వకారణం తెలుగు సినిమాకి శాశ్వత కీర్తిని తెచ్చిన మహానటుడు ఎన్టీఆర్ గారు. ఆయన చేతుల మీదుగా ప్రారంభమైన వైజయంతి మూవీస్, సురేష్ ప్రొడక్షన్స్ వంటి సంస్థలు నేటికీ అగ్రస్థానంలో వెలుగొందుతున్నాయి. నటసింహం నందమూరి బాలకృష్ణకు నటనలో ఓనమాలు దిద్దిన గురువు కూడా ఆయనే.లి

**సువర్ణ హస్తం -- తెలుగు జాతి అదృష్టం :** ఇంకో వెయ్యి జన్మల వరకు మనం ఇటువంటి సుందర మానవ రూపంలో సువర్ణ హస్తంతో జన్మించిన మనిషిని చూడలేమేమో... ఎందుకంటే అది మామూలు హస్తవాసి కాదు... ఆ చెయ్యి సువర్ణ హస్తం. ఏది మొదలు పెట్టినా అది శాశ్వతంగా వెలుగొందుతూనే ఉంటుంది. దేశ రాజకీయ చరిత్రలో ఇంతమంది పిల్లలు, మనుమలు, మనుమరాళ్లు ఉన్నప్పటికీ ఒక్క అవినీతి మరక కూడా అంటని మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. ఆయన ప్రారంభించిన పథకాలు, సంస్థలు, సంస్కరణలు నేటికీ నెంబర్ వన్ స్థానంలో వెలుగుతూనే ఉన్నాయి.లి

**తెలుగు తల్లి పెద్ద కొడుకు:** అర్థమైంది కదా ఆ సువర్ణ హస్తం ఎవరిదో... ఆయనే తెలుగు జాతి ముద్దుబిడ్డ... తెలుగు తల్లి పెద్ద కొడుకు... గౌరవనీయులు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు నందమూరి తారక రామారావు ఘనకీర్తి అజరామరం... ఆచంద్రతారకం... చరిత్రాత్మకం. ఒక మనిషి గతించిన రెండో రోజే ఆ మనిషి జ్ఞాపకాలు మరచిపోయే ఈ రోజుల్లో... నేలను విడిచి నింగికి వెళ్లి దాదాపు 30 సంవత్సరాలు పూర్తైనా ప్రతి రోజూ... ప్రతి క్షణం... తెలుగునాట ఇంటింట ఇలవేల్పుగా పూజింపబడుతున్న మరణం లేని ఆ దైవాంశ సంభూతునికి నమస్సుమాంజలి అని తెలిపారు. అదే అదే స్ఫూర్తితో తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు స్వర్గీయ ఎన్టీ రామారావు గారి ఆశయాలను ఆలోచనలను నెరవేరుస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు

# 'కాపు సంక్షేమంలో టీడీపీ చిత్తశుద్ధి – వైసీపీ నాటకం'





**జగ్గంపేట / అమరావతి . మే 27 ఉష శ్రీ ప్రతినిధి.** మహానాడు వేదికగా టీడీపీ జగ్గంపేట ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని, కాపు సామాజికవర్గానికి జరిగిన మేలును గణాంకాలతో సహా వివరించారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

1. సంక్షేమమే టీడీపీ బ్రాండ్.
కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదవాడికి తొలిసారి చేయూతనిచ్చింది తెలుగుదేశం పార్టీనే.
– చంద్రబాబు నాయుడు గారి సంకల్పం: పేదలకు తాత్కాలిక భృతి కాదు, శాశ్వత సంక్షేమం.
సంక్షేమానికి .టీడీపీయే బ్రాండ్ అంబాసిడర్అని జగన్ పాలన చూసిన తర్వాత ప్రజలే తేల్చి చెప్పారు.

2. కాపు రిజర్వేషన్ – టీడీపీ చిత్తశుద్ధి.
2016లోనే అసెంబ్లీలో కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిది.
కాపులపై ప్రేమతో ఇ బి సి10% రిజర్వేషన్‌లో 5% కాపులకు ప్రత్యేకంగా కేటాయించాం.
– ఈ రిజర్వేషన్ వల్ల కాపు యువతకు ఉద్యోగాలు, ఆర్థిక లబ్ధి, విదేశీ విద్య అవకాశాలు అందాయి.
– అయితే "కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడం దారుణంఅని వ్యాఖ్యానించిన పార్టీ వైసీపీ.

3. కాపులపై జగన్ వైఖరి – నటన – నిజం
– కాపులను పక్కన కూర్చోబెట్టుకోవడానికే ఇష్టపడని వ్యక్తి జగన్.
నిన్నటివరకు అంబటి రాంబాబుకు కులం తోక లేదు, కానీ ఇప్పుడు కాపుల పేరుతో రాజకీయం.
–గొడ్డలి పార్టీ లో కాపు నాయకులకు కులం అంటగట్టి చీల్చే రాజకీయం చేస్తున్నారు.
– కాపు సామాజికవర్గం కోసం అంబటి రాంబాబు చేసింది శూన్యం ఈరోజు కాపులపై ప్రేమ ఒలకబోయడం నటనే.

4. కూటమి ప్రభుత్వంలో కాపులకు జరిగిన లబ్ధి – లెక్కలతో సహా

పథకం లబ్ధిదారులు / మొత్తం వివరాలు
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.6,702.51 కోట్లు
కాపు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అందజేత
తల్లికి వందనం 5 లక్షల కాపు తల్లులుఒ క్ కి
తల్లికి ఆర్థిక సాయం
స్కాలర్‌షిప్‌లు రూ.724 కోట్లు కా ప్ ు
విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసా
దీపం-2 పథన కంలో 7 లక్షల కాపు మహిళలు,
రూ.198 కోట్లు ఉచిత గ్యాస్ కనెక్షన్ల ద్వారా లబ్ధి
ఆటో డ్రైవర్ల సాయం 25,756 మంది,
రూ.38 కోట్లు కాపు సామాజికవర్గ డ్రైవర్లకు
ఆర్థిక చేయూత

జగన్ పాలనలో కాపులకు జరిగింది అన్యాయం, అణచివేత. కూటమి ప్రభుత్వంలోనే కాపులకు ఆత్మగౌరవం, ఆర్థిక భరోసా దక్కింది. జగన్ ఏం చేయలేదో ప్రజలే సమాధానం చెప్పారు అని జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. కాపుల అభివృద్ధి కోసం టీడీపీ కట్టుబడి ఉంది.

## వరికుంటపాడు మండల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పేరం సుధాకర్ రెడ్డి

**ఉష శ్రీ వరికుంటపాడు ప్రతినిధి బాలు** ప్రేమ, కరుణ,త్యాగం,మరియు మానవత్వానికి ప్రతీక అయిన పవిత్రమైన బక్రీద్( ఈద్-ఉల్ ఆదా ) పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అల్లా హే పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచం చలమైన విశ్వాసం, త్యాగనిరతిని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుంది. ఈ పవిత్రమైన రోజున మన అందరి జీవితాలలో ఆనందం, శాంతి, శ్రేయస్సు వెల్లి విరియాలని, అల్లా హే ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని కోరుకుంటూ కరుణా, ప్రేమ,త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ పేరం సుధాకర్ రెడ్డి



## వరికుంటపాడు ముస్లిం సోదర సోదరీ మణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన వడ్లమూడి నాగేంద్ర బాబు



**ఉష శ్రీ వరికుంటపాడు ఉదయగిరి ప్రతినిధి బాలు** వరికుంటపాడు మండల ప్రజలకు వడ్లమూడి నాగేంద్ర బాబు ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ (ఈద్-ఉల్-అధా) చాలా పవిత్రమైన పండగని , మత సామరస్యానికి ప్రతీక అని, త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్తమానవాళికి శాంతి చేకూరాలని అల్లాని ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ పవిత్రమైన పండుగ మీ జీవితంలోకి త్యాగం, సహనం, శాంతి మరియు సంతోషాలను తీసుకురావాలని, అల్లాహ్ అనుగ్రహం ఎల్లప్పుడూ మీపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వడ్లమూడి నాగేంద్ర బాబు తెలిపారు..

## వైఎస్ ఆర్ సిపి రాష్ట్రస్థాయి విస్తృత సమా-వేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అలజంగి



**పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జి ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి మే27:-** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారితో నేడు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి విజయనగరం జిల్లా వైసీపీ మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు పాల్గొన్న పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సమావేశ అనంతరం వారితో కలిసి శ్రీ వైయస్ జగన్ గారిని ప్రత్యేకంగా కలుసుకోవడం జరిగినది.బి

## బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఉదయగిరి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సిపి బూత్ అధ్యక్షులు యారగూటి చెంచురెడ్డి



**ఉష శ్రీ వరికుంటపాడు ఉదయగిరి ప్రతినిధి బాలు** ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.తెలియజేసిన యారగుటి చెంచురెడ్డి. త్యాగం, ప్రేమ, దయ, సహనం అనే మహత్తరమైన విలువలను మనకు గుర్తుచేసే ఈ పవిత్ర పండుగ మీ జీవితంలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం మరియు శాంతిని నింపాలని కోరుకుంటున్నాను. అల్లాహ్ కరుణ మీ ఇంటిని సంతోషాలతో నింపాలి. మీ ప్రతి ప్రార్థనకు ఫలితం దక్కాలి. మీ కుటుంబంలో ఎల్లప్పుడూ ప్రేమ, ఐక్యత, సుఖసంతోషాలు నెలకొనాలి.ఈ బక్రీద్ మీ జీవితానికి కొత్త ఆశలు, కొత్త విజయాలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి 13 గేదెలు మృతి.



**ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 27)** మంగళవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు పొలాలలో తెగిపడిన విద్యుత్ తీగలను తగిలి బుధవారం గంగవరం గ్రామంలోని పలువురు రైతులకు చెందిన సుమారు 13 గేదెలు మృతి చెందాయి. బాధ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగవరం గ్రామానికి చెందిన మేడిబోయిన సుబ్బమ్మ(3), మేడిబోయిన చిన్న దుర్గయ్య(2), ఆవుల కోనయ్య(2), ఆవుల పెద వెంకటసుబ్బయ్య(1),రాగి లక్ష్మయ్య-(2), ఆవుల చిన్న వెంకటసుబ్బయ్య(1), ఆవుల బాలసుబ్బయ్య(1), మేడిబోయిన వెంకటమ్మ(1) లకు చెందిన గేదెలు పొలంలో మేత మేస్తుండగా అటువైపుగా వెళ్తున్న బర్రెలు తెగిపడియన విద్యుత్ తీగలను తగిలి దీంతో అక్కడికక్కడే 13 బర్రెలు మృతి చెందాయి. దాదాపు రూ. 6 లక్షల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన పాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యుత్ శాఖ ,రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన బర్రెలను పరిశీలించి రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని తెలిపారు.



## విద్యుత్ తీగలు తగిలి మహిళ మృతి



**ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 27)** సీతారామపురం వ ు ం డ ల ం లో ని కోయిలంపాడు గ్రామంలో బుధవారం ఉదయం తెగిపడిన విద్యుత్ తీగలను ప్రమాదవశాత్తు తగిలి మహిళ మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు మంగళవారం సాయంత్రం గాలివాన కు తెగిపడిన విద్యుత్ తీగను గమనించకుండా తొక్కిన చలసాని వెంకటసుబ్బమ్మ(56) విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఇంటి బయట బహిర్భూమికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తెగిన తీగలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతురాలును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN